
# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

**వర్షాలపై జిల్లా యంత్రాంగం అప్రమత్తం**
**అధికారులందరూ అందుబాటులో ఉండాలి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**
**కలెక్టరేట్‌లో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు**




**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్,టౌన్ :** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ ఆదేశించారు. అత్యవసర పరిస్థితులు మినహా అధికారులు సెలవులు పెట్టొద్దని స్పష్టం చేశారు. గురువారం క్యాంపు కార్యాలయం నుంచి గూగుల్ మీట్ ద్వారా జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. మండలాల వారీగా వర్షాల పరిస్థితిని తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, ప్రజల ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కలెక్టరేట్‌లో 9391942254 నంబర్‌తో 24 గంటల కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో రోపులు, డ్రోన్లు సిద్ధంగా ఉంచాలని, చెరువులు, కల్వర్టులు, కుంటల వద్ద ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వర్షాలకు దెబ్బతిన్న ఇళ్లలో ఎవరూ నివసించకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రభుత్వ హాస్టళ్లు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పైకప్పు లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు లేదా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. దూప్‌సింగ్ తండా వంటి వరద ప్రభావిత ప్రాంతాల్లో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి నిల్వ నీరు ఉన్న ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫాగింగ్ నిర్వహించాలని ఆదేశించారు. విద్యుత్ ప్రమాదాల నివారణకు విద్యుత్ శాఖ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వైద్యాధికారులు అందుబాటులో ఉంటూ ప్రజారోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టాలని, పాముకాటు, అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులకు అవసరమైన మందులు అన్ని వైద్య కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

# ఘనాపూర్ ఆనకట్టను పరిశీలించిన ఎస్పీ

**వర్షాల వేళ పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి**



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ ప్రతినిధి :-** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఏడుపాయల సమీపంలోని ఘనాపూర్ ఆనకట్టను జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు గురువారం పరిశీలించారు. ఆనకట్టలోకి వస్తున్న నీటి ప్రవాహం, నీటి మట్టాన్ని పరిశీలించి అధికారులతో పరిస్థితిని సమీక్షించారు. వరద ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున ప్రజల భద్రతకు ముందస్తు చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రమాదకర ప్రాంతాల్లో బారికేడ్లు, పోలీసు పికెట్లు ఏర్పాటు చేసి ప్రజలను అక్కడికి వెళ్లకుండా చూడాలని సూచించారు. వరద నీటి వద్ద సెల్ఫీలు, వీడియోల కోసం వెళ్లి ప్రాణాలను ప్రమాదంలో పెట్టుకోవద్దని హెచ్చరించారు. పర్యాటకులు, స్థానికులు నీటిలోకి దిగడం, ప్రవాహాన్ని దాటేందుకు ప్రయత్నించవద్దని సూచించారు.ఆనకట్ట దిగువ ప్రాంతాల్లో పశువులను మేపే కాపరులు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, కాలువల వద్దకు పశువులను తీసుకెళ్లవద్దన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా పోలీసు సిబ్బందిని సిద్ధంగా ఉంచి, స్థానిక అధికారులతో సమన్వయం చేస్తూ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఎస్బీ ఇన్‌స్పెక్టర్ సందీప్‌రెడ్డి, మెదక్ రూరల్ సీఐ కృష్ణమూర్తి, పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# మొబైల్ యుగంలో క్రీడలు అవసరమే..

**ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి శారీరక విద్యే పునాదిలి మైత్రి శాంషన్ పిఈటి..**

**నారాయణఖేడ్ వాస్తవ తెలంగాణ న్యూస్** ఆరోగ్యమే మహాభాగ్యం అని మన పెద్దలు చెప్పిన మాట నేటి డిజిటల్ యుగంలో మరింత సార్థకంగా కనిపిస్తోంది. ప్రపంచం సాంకేతికంగా ఎన్నడూ లేనంత వేగంగా అభివృద్ధి చెందుతున్నా, మనిషి శారీరక చలనం మాత్రం రోజురోజుకూ తగ్గిపోతోంది. ఒకప్పుడు జీవితాన్ని సులభతరం చేయడానికి రూపొందించిన మొబైల్ ఫోన్, నేడు మనిషి జీవనశైలినే మార్చివేసింది. విద్య, ఉద్యోగం, వినోదం, సమాచార మార్పిడి అన్నీ అరచేతిలోకి వచ్చాయి. అయితే ఈ సౌకర్యం మరోవైపు పిల్లలు, యువత మైదానాలకు దూరమయ్యే పరిస్థితిని సృష్టించింది. ఒకప్పుడు సాయంత్రం వేళల్లో ఆటలతో కళకళలాడిన పాఠశాల మైదానాలు, గ్రామాల ఖాళీ ప్రదేశాలు నేడు నిశ్శబ్దంగా కనిపిస్తున్నాయి. చేతిలో బ్యాట్, బంతి ఉండాల్సిన చోట మొబైల్ ఫోన్ కనిపిస్తోంది. ఈ మార్పు కేవలం జీవనశైలిలో వచ్చిన మార్పు మాత్రమే కాదు; భవిష్యత్ తరాల ఆరోగ్యానికి మోగుతున్న ప్రమాద ఘంటిక కూడా.మొబైల్ మనిషిని ప్రపంచానికి దగ్గర చేసింది... కానీ మైదానానికి మాత్రం దూరం చేసింది."ఈ పరిస్థితిని మార్చాలంటే చిన్నప్పటి నుంచే పిల్లల్లో ఆటలపై ఆసక్తిని పెంపొందించడం, శారీరక విద్యకు ప్రాధాన్యం ఇవ్వడం అత్యంత అవసరం.

**శారీరక విద్య అంటే ఏమిటి..**

ప్రఖ్యాత శారీరక విద్యావేత్త జెస్సీ ఫెయిరింగ్ విలియమ్స్ శారీరక విద్యను ఇలా నిర్వచించారు: శారీరక కార్యకలాపాల ద్వారా అందించే విద్యే శారీరక విద్య. ఈ నిర్వచనం ప్రకారం శారీరక విద్య అనేది కేవలం ఆటలు నేర్పే పాఠ్యాంశం కాదు. ఇది శరీరం, మనస్సు, భావోద్వేగాలు, సామాజిక విలువలు, నాయకత్వ లక్షణాలను సమతుల్యంగా అభివృద్ధి చేసే సమగ్ర విద్యా ప్రక్రియ. ప్రపంచ ఆరోగ్య డబ్ల్యూ.హెచ్.ఓ సంస్థ సూచనల ప్రకారం, 5--17 సంవత్సరాల పిల్లలు మరియు యుక్తవయస్కులు ప్రతిరోజూ కనీసం 60 నిమిషాల మితమైన లేదా తీవ్రమైన శారీరక చలనం చేయాలి. ఈ అలవాటు శరీర దారుఢ్యాన్ని పెంచడమే కాకుండా గుండె ఆరోగ్యం, ఎముకల బలం, మానసిక ప్రశాంతతను కూడా మెరుగుపరుస్తుంది.కానీ నేడు చాలా మంది పిల్లల రోజువారీ జీవితంలో ఆ 60 నిమిషాల మైదానం స్థానాన్ని 6 గంటల మొబైల్ వినియోగం ఆక్రమిస్తోంది. వ్యాయామం చేయడానికి కేటాయించిన ఒక గంట... ఆసుపత్రిలో గడపాల్సిన ఎన్నో గంటలను తగ్గిస్తుంది.మైదానం నేర్పేది జీవిత పాఠాలు క్రీడలు కేవలం పతకాలు సాధించడానికి మాత్రమే కాదు. అవి జీవితాన్ని ఎలా గెలవాలో నేర్పిస్తాయి. ఆటల ద్వారా క్రమశిక్షణ, సమయపాలన, నాయకత్వం, సహనం, జట్టు భావన, ఆత్మవిశ్వాసం, పరస్పర గౌరవం వంటి విలువలు సహజంగానే అలవడతాయి.



**తల్లిదండ్రులు -- ఉపాధ్యాయుల బాధ్యత**

పిల్లలకు ఖరీదైన మొబైల్ ఫోన్ కొనివ్వడం కంటే ప్రతిరోజూ కనీసం ఒక గంట ఆటలకు అవకాశం కల్పించడం గొప్ప బహుమతి. తల్లిదండ్రులు పిల్లలతో కలిసి నడవడం, సైక్లింగ్ చేయడం, ఆటలు ఆడడం వంటి అలవాట్లను పెంపొందించాలి. ఉపాధ్యాయులు శారీరక విద్యను కేవలం మార్కుల కోసం కాదు, జీవిత నిర్మాణం కోసం బోధించాలి.

# శంకర్‌పల్లిలో 'మా విలేజ్ రెస్టారెంట్' ప్రారంభించిన...


**మాజీ హోంశాఖ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి**



**శంకర్‌పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన "మా విలేజ్ రెస్టారెంట్" ను మాజీ హోంశాఖ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె రిబ్బన్ కట్ చేసి రెస్టారెంట్‌ను ప్రారంభించి నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ, స్థానికంగా ఉపాధి అవకాశాలను కల్పించే వ్యాపార సంస్థలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. నాణ్యమైన ఆహారంతో పాటు వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రజల ఆదరణ పొందాలని రెస్టారెంట్ యాజమాన్యానికి సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, స్థానిక ప్రముఖులు, వ్యాపారవేత్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అతిథులను రెస్టారెంట్ యాజమాన్యం ఘనంగా సన్మానించింది. కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో నిర్వహించగా, స్థానికులు రెస్టారెంట్ ప్రారంభాన్ని స్వాగతిస్తూ నిర్వాహకులకు అభినందనలు తెలిపారు.

# సనాతన ధర్మాన్ని విశ్వ వ్యాపితం చేసిన అధిశంకర చార్యులను, శివాజిని, ప్రతి హిందువు ఆదర్శంగా తీసుకోవాలి..

**శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** సనాతన ధర్మాన్ని విశ్వవ్యాపితం చేసిన జగద్గురు ఆదిశంకర చార్లను హిందూ హైందవ జాతి చైతన్యం కోసం ప్రాణాలను కూడా లెక్కచేయని చత్రపతి శివాజీ లను ప్రతి భారతీయుడు ఆదర్శంగా తీసుకొని ఎదగాలని తెలంగాణ ఎండోమెంట్ సెల్ ధార్మిక స్టేట్ కన్వీనర్ శ్రీ అన్నవజ్జుల సూర్యప్రకాష్ గారు పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం వ్యాస పూర్ణిమ గురిపౌర్ణిమ సందర్భంగా నవపేట్ మండలం గుబ్బడి పత్యపురంలోని శ్రీ రాధాకృష్ణ ఆలయ క్షేత్రం శ్రీ క్రిష్ణగిరి పాదాలగుట్టను ఆయన సందర్శించి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురాతన ఆలయాలు అభివృద్ధి సనాతన చరిత్రల అభివృద్ధి కోసం శ్రమించి చెందిప్ప మరకత శివలింగ నామకరణ భక్తుడు ఆలయ పున నిర్మాణ స్వీకారకుడు కోటి దీపోత్సవ రాష్ట్రస్థాయి ధర్మకర్త అవార్డు గ్రహీత శంకర్పల్లి సేవా ఫౌండేషన్ అధ్యక్షులు ఆర్ నరేష్ కుమార్ (సతీష్ కుమార్ ) సేవలు అభినందనీయమన్నారు. నేటి యువతరం నరేష్ కుమార్ ను ఆదర్శంగా తీసుకొని తమ తమ గ్రామాలలో ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయాలన్నారు. స్టేట్ కో కన్వీనర్ శ్రీ నిరంజన్ దేశాయ్ గారు మాట్లాడుతూ తాను మా ధార్మిక సంస్థలో రంగారెడ్డి జిల్లా రూరల్ జాయింట్ కన్వీనర్ గా ఉన్న నరేష్ కుమార్ సతీష్ కుమార్ ఇలాంటి మారుమూల గ్రామాల్లో దేశభక్తిని దైవభక్తిని పెంపొందించడం తమ సంస్థకే గర్వకారణమని కొనియాడారు. ప్రతి హిందూ ప్రతి శనివారం తప్పకుండా గుడికెళ్లి పూజలు చేయాలని నరేష్ కు మీరంతా సహకరిస్తే మీ గ్రామానికి మరింత పేరు ప్రఖ్యాతలు లభిస్తాయి అని సూచించారు. స్టేట్ కార్యవర్గ సభ్యులు మణిదీప్, జిల్లా కో కన్వీనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ ఈ గుబ్బడి పత్తి పురంలోని క్రిష్ణగిరి పాదాల గుట్ట ఎంతో



మహిమగలదని ఇలాంటి ప్రాంతానికి పిలిపించిన నరేష్ కుమార్ గారికి గ్రామస్తులకు కృతజ్ఞతలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయాలని తాము కూడా ఇలాంటి ఆలయాల నిర్మాణాలకు అండగా ఉంటామని తెలిపారు. రంగారెడ్డి జిల్లా రూరల్ కన్వీనర్ నర్సింగ్ రావ్, భాజపా ఎండోమెంట్ సెల్ ధార్మిక జాయింట్ కన్వీనర్ ఆర్ నరేష్ కుమార్ సతీష్ కుమార్ మాట్లాడుతూ పుట్టిన ఊరును జన్మనిచ్చిన తల్లిదండ్రులను మర్చిపోవద్దని శ్రీరామచంద్రుడు అన్నాడు కాబట్టి ప్రతి ఒక్కరూ రాముని సందేశాన్ని ఆదర్శంగా తీసుకుంటే ప్రతి గ్రామం ఓ రామ రాజ్యం అవుతుందని తెలిపారు... గురు పూర్ణిమ గురు పూజత్సవమును పురస్కరించుకొని అంతప్ప గూడ గ్రామం లోని శ్రీ శ్రీ భ్రమరాంబికా మల్లికార్జున బ్రహ్మానంద ఆశ్రమ పిఠాధిపతి ఏ. నర్సింహా గౌడ్ గారిని, సూర్య ప్రకాష్ రావ్ గారు శాలువాతో సత్కరించి గురువందనం గౌరవాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రావులపల్లి రామ లక్ష్మయ్య భూపతిరెడ్డి, ముదిరాజ్ జంగయ్య, ఆర్ రాజు, రాములు గౌడ్, వేనేంద్ర చారి, కార్తీక్, పోచయ్య, తదితరులను స్టేట్ కమిటీ అభినందించి శాలువాక్ అప్పడం జరిగింది. స్టేట్ జాయింట్ కన్వీనర్ ఎస్ విజయ శ్రీ చౌదరి గుడి అభివృద్ధికి ఐదువేలను విజయేందర్ సింగ్ 10000 అందించడం జరిగింది. అనంతరం నరేష్ కుమార్ స్టేట్ కమిటీ అన్న వజ్జుల సూర్యప్రకాష్ గారిని, నిరంజన్ దేశాయ్ గారిని, విజయ్ శ్రీ చౌదరి గారిని, అండెం నర్సిరెడ్డి గారిని, ముత్యాల అనిల్ కుమార్ గారిని, హనుమకొండ శైలజ గారిని, శంకర్ చారిని, జిల్లా జాయింట్ కన్వీనర్ ఎన్.రమేష్ గారిని, జిల్లా జాయింట్ కన్వీనర్ డి భాస్కర్ గౌడ్, గారిని జిల్లా కో కన్వీనర్ కొంగూరి కిరణ్ గారిని, వైబావ్, నర్సింహా రెడ్డి తదితర కార్యవర్గ సభ్యులందరికీ సన్మానించి తీర్థ ప్రసాదలను అందించడం జరిగింది . అనంతరం వచ్చిన భక్తులందరికీ అన్న వితరణ అన్న ప్రసాద వితరణ జరిగింది. పచ్చని పంట పొలాలు చల్లని చిరుజల్లులతో కూడిన గాలులో పల్లెటూరి వాతావరణం మనసులను ఆనందపరిచిందని వచ్చిన భక్తులందరూ పులకించి పోవడం జరిగింది.

# గురుపూర్ణిమ సందర్భంగా సాయిబాబా ప్రత్యేక పూజ కార్యక్రమం లో ముప్పు శ్రీనివాస్ రెడ్డి ..



**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ పరిధిలోని సింహపూరి కాలనీ, సత్యనారాయణ కాలనీ, రాజ్‌సుఖ్‌నగర్ కాలనీల సాయిబాబా ఆలయంలో గురు పూర్ణిమ సందర్భంగా బాబా ఆశీర్వాదం తీసుకొని, అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో నాగారం డివిజన్ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ బండారు మల్లేష్ యాదవ్, మాజీ కౌన్సిలర్లు లావణ్య శ్రీనివాస్, సుమిత్ర సురేష్, గనపురం కొండలరెడ్డి, మాజీ ఎంపీటీసీ కిరణ్‌జ్యోతి ప్రవీణ్ కుమార్, పంగ సంతోష్, గనపురం గోపాల్ రెడ్డి, మురళి చారి, జే. దాస్, ఉమ శంకర్ గౌడ్, రవిందరరెడ్డి,రమేశ్, కాలనీ వాసులు, సాయిబాబా భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సార్ పై బిఎల్ఓలతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే శ్రీగణేష్



**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్ కంటోన్మెంట్ /**ఎస్ఐఆర్ (సార్ ) ప్రక్రియ పూర్తిచేయడానికి ఇంకా కేవలం 5 రోజులు మాత్రమే గడువు ఉండటంతో, బిఎల్ఓలు (బి ఎల్ ఓ ) ఈ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ సూచించారు. గురువారం తన కార్యాలయంలో కంటోన్మెంట్ పరిధిలోని బిఎల్ఓలతో ఆయన ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ క్షేత్రస్థాయిలో బిఎల్ఓలు ఎదుర్కొంటున్న సమస్యలను, సవాళ్లను అడిగి తెలుసుకున్నారు. నిర్దేశిత సమయంలోగా పనులు పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఎదురయ్యే సవాళ్లను ఎలా అధిగమించాలో వారికి దిశానిర్దేశం చేశారు.బిఎల్ఓలకు రావాల్సిన బకాయి వేతనాల విషయమై ఎమ్మెల్యే శ్రీగణేష్ స్పందించారు. సమావేశం మధ్యలోనే కంటోన్మెంట్ బోర్డు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, బిఎల్ఓల వేతనాల విడుదలపై చర్యలు తీసుకోవాలని సూచించారు. సిబ్బందికి సరైన సమయంలో వేతనాలు చెల్లిస్తేనే వారు మరింత ఉత్సాహంగా, బాధ్యతాయుతంగా పనిచేస్తారని అధికారులకు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో పలువురు బిఎల్ఓలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# సమాజానికిసేవలందించడానికి రోటరీ ఎప్పుడు ముందుంటుందిరోటరీ డిస్ట్రిక్ గవర్నర్ రొటేరియన్ హరిహరప్రసాద్



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాలో సమాజానికి ఎప్పుడు సేవలందికదికి రొటేటరీ ఇంటర్నేషనల్ ముందుంటని రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎం హరిహరప్రసాద్ అన్నారు. బుధవారం సాయంత్రం సంగారెడ్డి రోటరీ క్లబ్ ఆఫ్ మంజీర ఇన్స్టలేషన్ కార్యక్రమం పాల్గొని నూతనంగా ఏర్పడిన కార్యవర్గానికి ప్రమాణ స్వీకారాన్ని చెంచారురోటరీ ఫౌండేషన్ ఆశయాల గురించి రోటరీ క్లబ్ ఆఫ్ చందానగర్ అధ్యక్షులు రొటేరియన్ ఎం విజయదుర్గ వివరించారు. రోటరీ క్లబ్ ఆఫ్ మంజీర సంగారెడ్డి కి స్థలాన్ని జిల్లా కలెక్టర్తో మాట్లాడి ఇప్పించడానికి ప్రయత్నం చేస్తానాని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నిర్మలజెగ్గారెడ్డి హామీ ఇచ్చారు. సంగారెడ్డి రొటేటరీ క్లబ్ చేస్తున్న సేవలను అభినందించారు. గత సంవత్సం రోటరీ క్లబ్ చేసిన సేవలను గత సంవత్సరం అధ్యక్షులు కిషన్ వివరించారు. రాబోయే సంవత్సరం చేయాలునుకన్న కార్యక్రమాలను ప్రస్తుత అధ్యక్షులు సి హ్యాచ్ అంజయ్య వివరించారురోటరీ క్లబ్ సభ్యులందరూ సహకరించి సంగారెడ్డి జిల్లాలో ఉత్తమ సేవలందించాలని ప్రస్తుత కార్యదర్శి కమలాకర్ రాజు కోరారు ఈసంవత్సరం 8 మంది కొత్త సభ్యులకు స్వాగతించారుజిల్లా గ్రంథాలయ చైర్మన్ జి అంజయ్య, మున్సిపల్ చైర్పర్సన్ కున వనిత సంతోష్, సంగారెడ్డి రోటరీ క్లబ్ సభ్యులు లింగగౌడ్, విశ్రాంత మండల విద్యాధికారి డి అంజయ్య దినేష్, భూమయ్య నాగిరెడ్డి, వేణుగోపాల్ పాండురంగంసెట్, దశరథ్, ఉదయభాస్కర్ జనక్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్టూరు గ్రామ మాజీ సర్పంచ్ గడ్డమీద సత్యానారాయణ మాతృమూర్తికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ నివాళి



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ / జూలై 30**సంగారెడ్డి జిల్లాసదాశివపేట మండలంలోని వెల్టూరు గ్రామ మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డమీద సత్యనారాయణ మాతృమూర్తి శ్రీమతి పార్వతమ్మ పరమపదించిన విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వారి స్వగృహానికి వెళ్లి పార్వతమ్మ అమృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం గడ్డమీద సత్యానారాయణ గారితో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారికి మనోధైర్యాన్ని కల్పించారు. పార్వతమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు గ్రామ సర్పంచ్ కిష్టయ్య మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి సీనియర్ నాయకులు చిక్కుల మల్లేశం, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాస్, గొల్ల నవీన్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్న.

# గురు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ జులై /30** సంగారెడ్డి పట్టణంలోని 9వ వార్డులో గురు దత్తాత్రేయ సహిత సాయిబాబా దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు వేద మంత్రోచ్చారణల మధ్య పూర్ణకుంభ స్వాగతం పలికి ప్రత్యేక ఆశీర్వచనాలు అందజేశారుఅనంతరం ఎమ్మెల్యే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిప్రజలు సుఖశాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూభారతీయ సంస్కృతిలో గురువుకు అత్యున్నత స్థానం ఉందని, గురువులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారుగురు పౌర్ణమి పర్వదినం ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక చింతనను పెంపొందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ విజేందర్ రెడ్డి, కౌన్సిలర్ లాడే మల్లేశం , 9 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి లాడే బాలు , సీనియర్ నాయకులు వేణుగోపాల స్వామి పట్టణ కూర్మ సంఘం అధ్యక్షులు మల్లేశంలాడే వెంకటేశం మండల పార్టీ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి విఠల్ కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి లక్ష్మారెడ్డి, ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**రూ. 76.46 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు.**
**హాజరైన డీసీసీ అధ్యక్షులు వజ్రేష్ యాదవ్, ఉప్పల్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి.**
**హాజరైన కంది శ్రవణ్ కుమార్ రెడ్డి, హబ్సీగూడ నేతలు**



**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ అన్ని డివిజన్ల పరిధిలోని కాలనీలలో రూ. 76.46 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, లితోటకూర వజ్రేష్ యాదవ్ తో కలిసి మంత్రి శ్రీధర్ బాబు శంకుస్థాపన చేశారు. రామంతాపూర్, ఉప్పల్ భగాయత్ ఫేజ్-1, ఉప్పల్ భగాయత్ ఫేజ్-2, వెంకట్ రెడ్డి నగర్, బీరప్పగడ్డ డివిజన్, చిలుకానగర్ డివిజన్, కుషాయిగూడ డివిజన్, చర్లపల్లి డివిజన్, కాప్రా డివిజన్లలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ప్రజా పాలనలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వ పదేళ్ళ పాలనలో బీఆర్ఎస్ అప్పులే చేసిందన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు అప్పులు తీర్చుకుంటూ మరో వైపు అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా చెప్పారు.ఈ కార్యక్రమంలో హబ్సీగూడ డివిజన్ ప్రెసిడెంట్ కంది శ్రవణ్ కుమార్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ కంది ఆగి రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు బొప్పనపల్లి సుధాకర్ రెడ్డి , జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు గణేష్ నాయక్, హబ్సీగూడ డివిజన్ మాజీ అధ్యక్షులు గన్నారం విజయ్ కుమార్, జనరల్ సెక్రటరీ ధర్మా నాయక్, సీనియర్ నాయకులు చింతల బాబురావు, మురళీ కృష్ణ ముదిరాజ్, గుండు రాజన్న, మాలు నాయక్, గంగా యాదవ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాసు నాయక్, సాయి కిరణ్, సాయి కుమార్, సుమన్ నాయక్, శివ, వినోద్, అఖిల్, మహబూబ్ తో పాటు ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుషాయిగూడ వరుణ్ మోటార్స్ లో నూతన వేరియంట్లతో నూతన బ్రిజ్జా టర్బోజెట్ ఆవిష్కరణ..---ముఖ్య అతిథిగా బొంతు రామ్మోహన్, శ్రీదేవి యాదవ్..



**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ రాంపల్లి లో దేశంలోనే అగ్రగామి మారుతి సుజుకి డీలర్ సంస్థ వరుణ్ మోటార్స్ ప్రేవేట్ లిమిటెడ్ అత్యాధునిక సాంకేతిక, శక్తివంతమైన పనితీరు, అదునాతన భద్రత ప్రమాణాలతో రూపొందించిన నూతన బ్రెజ్జా టర్బో బూస్టర్జెట్ వాహనాన్ని ఈ సి ఐ ఎల్ కుషాయిగూడ షోరూంలో ఘనంగా ఆవిష్కరించింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మాజీ నగర మేయర్ బొంతు రామ్మోహన్, చర్లపల్లి మాజీ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ మాజీ ముఖ్య అతిథిగా హాజరై వాహనాన్ని ఆవిష్కరించారు... సరికొత్త 2026 మారుతి సుజుకి బ్రెజ్జా భారత మార్కెట్లో అధికారికంగా విడుదలైంది. దీని ప్రారంభ ఎక్స్-షోరూమ్ ధర ?7.40 లక్షలు. కొత్త మోడల్‌లో డిజైన్, ఫీచర్లు, భద్రత మరియు ఇంజిన్ ఎంపికల్లో పలు అప్‌డేట్లు ఉన్నాయి...

**ప్రధాన హైలైట్స్ :** ప్రారంభ ధర: ?7.40 లక్షలు (ఎక్స్-షోరూమ్) కొత్త 1.0-లీటర్ (బస్టర్ జెట్)టర్బో పెట్రోల్ ఇంజిన్ ఆప్షన్. 1.5-లీటర్ పెట్రోల్ మరియు (సి ఎన్ జీ)వేరియంట్లు కూడా అందుబాటులో ఉన్నాయి. కొత్త 10.1-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్. వెంటిలేటెడ్ ఫ్రంట్ సీట్లు, వైర్‌లెస్ చార్జింగ్, 64-కలర్ అంబియంట్ లైటింగ్. 6 ఎయిర్‌బ్యాగ్స్, 360ీ కెమెరా,(టి పి ఎం ఎస్ ), బ్లైండ్ స్పాట్ వార్నింగ్, రియర్ క్రాస్-ట్రాఫిక్ అలర్ట్ వంటి కొత్త భద్రతా ఫీచర్లు. భారత్ (ఎన్ సీ ఏ పి)లో 5-స్టార్ సేఫ్టీ రేటింగ్ పొందింది అని రాంపల్లి షో రామ్ నిర్వాహకులు తెలిపారు.

# భారీ వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి 24 గంటలు కంట్రోల్ రూమ్‌లు..

**ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు. సీఎస్ సంజయ్ జాజు**



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్,టౌన్ :-** రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. సీఎస్ సంజయ్ జాజు, రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్‌తో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వర్షాలు, వరదల పరిస్థితిని సమీక్షించారు. అధికారులు ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండాలని, అన్ని జిల్లాల్లో 24 గంటలూ కంట్రోల్ రూమ్‌లు పనిచేయాలని సూచించారు. వర్షపాతం, జలాశయాల పరిస్థితి, దెబ్బతిన్న రహదారులు, వంతెనలు, సహాయక చర్యలపై జిల్లా వారీగా వివరాలు తెలుసుకున్నారు. ఎక్కడైనా ప్రజలకు ఇబ్బందులు తలెత్తితే వెంటనే స్పందించాలని, గ్రామాల్లో టామ్‌టామ్ ద్వారా అప్రమత్తత కల్పించాలని ఆదేశించారు.లోతట్టు ప్రాంతాలు, చెరువులు, కుంటలు, నదుల వద్దకు ప్రజలు, పశుకాపరులు, మత్స్యకారులు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, పారిశుద్ధ్య పనులు నిరంతరం కొనసాగించాలని, వైద్యశాఖ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ.. భారీ వర్షాల సమయంలో పోలీసు శాఖ అన్ని విభాగాలతో సమన్వయంగా పనిచేస్తుందని, అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. మెదక్ కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ.. ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్రామాలు, మున్సిపాలిటీల్లో వర్షపు నీరు నిల్వ కాకుండా చూడాలని, విద్యుత్ స్తంభాలను తాకరాదని ప్రజలకు అవగాహన కల్పించాలని, పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, శిథిలావస్థలో ఉన్న భవనాల్లో నివసించే వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ నగేష్, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డీఆర్వో అంబదాస్ రాజేశ్వర్‌తో పాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# 9వ వార్డును నిర్లక్ష్యం చేయొద్దు

**రోడ్లు, పారిశుద్ధ్యం, వీధి కుక్కల సమస్యలు వెంటనే పరిష్కరించాలి కౌన్సిలర్ జుబేర్ అహ్మద్**



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్:-** మెదక్ మున్సిపల్ పరిధిలోని 9వ వార్డులో రోడ్లు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, వీధి కుక్కల సమస్యలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, వీటిని తక్షణమే పరిష్కరించాలని కౌన్సిలర్ జుబేర్ అహ్మద్ అధికారులను డిమాండ్ చేశారు. మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో వార్డు సమస్యలను ప్రస్తావిస్తూ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏళ్లుగా గుంతలమయంగా ఉన్న రహదారులతో ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వర్షాకాలంలో పరిస్థితి మరింత దయనీయంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.వార్డులో వీధి దీపాలు సక్రమంగా పనిచేయడం లేదని, పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం కొనసాగుతోందని, ఇంటింటికీ చెత్త సేకరణ కూడా సరిగా జరగడం లేదని పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను కోరారు. పట్టణంలో వీధి కుక్కల బెడద రోజురోజుకూ పెరుగుతోందని, చిన్నారులు కుక్కకాటుకు గురవుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా వీధి కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.మెదక్ అభివృద్ధికి ఎమ్మెల్యే నిధులు మంజూరైనప్పటికీ అధికారుల నిర్లక్ష్యంతో అభివృద్ధి పనులు ఆలస్యమవుతున్నాయని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి, 9వ వార్డుకు అవసరమైన కనీస మౌలిక వసతులు కల్పించాలని కౌన్సిలర్ జుబేర్ అహ్మద్ అధికారులను కోరారు.

# కుషాయిగూడ మార్కెట్ షాపుల అక్రమ బదిలీలు అనధికార వ్యాపార, అక్రమ వసూళ్ల పై కాప్రా డిసి కి వినతి..

**ఉప్పల్ జోనల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ జోనల్ కాప్రా సర్కిల్ కుషాయిగూడ కూరగాయల మార్కెట్‌లో షాపుల అక్రమ బదిలీలు, అనధికార వ్యాపారాలు, రైతుల వద్ద అక్రమ వసూళ్లు, ప్రభుత్వ ఆదాయానికి నష్టం, నిబంధనల ఉల్లంఘనలపై విజిలెన్స్ విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రం న్నీ కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అందించారు.మేము కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున మీ దృష్టికి ఒక అత్యంత ప్రజా ప్రయోజన అంశాన్ని తీసుకువస్తున్నాము.కుషాయిగూడ కూరగాయల మార్కెట్‌లో మొత్తం 219 షాపులు ఉన్నాయి. వాటిలో 149 కూరగాయల షాపులు, 59 పూజా సామగ్రి షాపులు, 11 నాన్‌వెజ్ షాపులు ఉన్నాయి. మొదట ప్రభుత్వం కేటాయించిన 149 కూరగాయల షాపులలో ప్రస్తుతం కేవలం 30 మంది మాత్రమే అసలు అలాట్‌మెంట్ పొందిన లబ్ధిదారులు కొనసాగుతున్నారు. మిగిలిన 119 షాపులు ఒకరి నుండి మరొకరికి అక్రమంగా విక్రయించబడినట్లు స్థానికంగా తెలిసింది.ప్రస్తుతం ఒక్కో షాపు ?25 లక్షల నుండి ?30 లక్షల వరకు విక్రయించబడుతున్నట్లు సమాచారం ఉంది. అంతేకాకుండా కొంతమంది వ్యక్తులు ఒక్కొక్కరు 3 నుండి 10 షాపుల వరకు కొనుగోలు చేసి, వాటిని అద్దెకు ఇచ్చి లక్షల రూపాయలు సంపాదిస్తున్నట్లు తెలుస్తోంది. ఇలాంటి వారు సుమారు 10 మంది ఉన్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు.అదేవిధంగా, కూరగాయల మార్కెట్‌లో కూరగాయల వ్యాపారం చేయాల్సిన షాపుల్లో వ్యక్తిగత కార్యాలయాలు ఏర్పాటు చేసుకుని రియల్ ఎస్టేట్, ఫైనాన్స్, సెటిల్‌మెంట్ వంటి కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు, అలాగే మార్కెట్ ప్రాంగణాన్ని ఇతర అనుచిత కార్యకలాపాలకు ఉపయోగిస్తున్నట్లు ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయి.ముఖ్యంగా ప్రతిరోజూ ఉదయం ఆకు కూరలు మరియు ఇతర కూరగాయలను విక్రయించడానికి వచ్చే రైతుల వద్ద ఒక్కొక్కరి నుండి ?10 నుండి ?20 వరకు అక్రమంగా వసూలు చేస్తున్నట్లు, ఈ విధంగా ప్రతిరోజూ సుమారు ?1,500 నుండి ?2,000 వరకు వసూళ్లు జరుగుతున్నట్లు రైతులు మరియు స్థానికులు ఆరోపిస్తున్నారు.అదేవిధంగా, ఈ మార్కెట్‌లో షాపులు కేటాయించినప్పటి నుండి నేటి వరకు సుమారు ?8 కోట్లకు పైగా అద్దె బకాయిలు మరియు ?2 కోట్లకు పైగా విద్యుత్ బిల్లుల బకాయిలు పేరుకుపోయినట్లు సమాచారం అందుతోంది. ఈ అంశాలు నిజమైతే ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం కలిగినట్లే కాకుండా ప్రభుత్వ ఆదాయానికి తీవ్ర గండి పడినట్లవుతుంది. అందువల్ల ఈ అంశాలపై కూడా సమగ్ర విచారణ జరిపించి వాస్తవాలను వెలుగులోకి



తీసుకురావాల్సిన అవసరం ఉంది.

**కావున ఈ అంశాలపై సమగ్ర విచారణ జరిపించి:**

1. అసలు అలాట్‌మెంట్ పొందిన లబ్ధిదారుల వివరాలను పరిశీలించాలి.
2. అక్రమంగా విక్రయించబడిన షాపులను గుర్తించాలి.
3. నిబంధనలకు విరుద్ధంగా బదిలీ చేసిన షాపుల అలాట్‌మెంట్‌లను రద్దు చేయాలి.
4. ఒకరి పేరుపై ఒకటి కంటే ఎక్కువ షాపులు ఉన్నట్లయితే అట్టి షాప్ ల అలాట్మెంట్ ను రద్దు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
5. మార్కెట్‌లో జరుగుతున్న అనధికార వ్యాపారాలు, కార్యాలయాలను తొలగించాలి.
6. ఖాళీ అయ్యే షాపులను పారదర్శక విధానంలో కుషాయిగూడ స్థానిక పేద నిరుద్యోగ యువతకు కేటాయించాలి.
7. ఆకు కూరలు మరియు ఇతర కూరగాయలు అమ్మే రైతుల వద్ద జరుగుతున్న అక్రమ వసూళ్లపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలి.
8. మార్కెట్‌కు సంబంధించిన అద్దె బకాయిలు, విద్యుత్ బిల్లుల బకాయిలు మరియు ప్రభుత్వానికి జరుగుతున్న ఆదాయ నష్టంపై ప్రత్యేక విచారణ జరిపించి, బాధ్యుల నుండి బకాయిలను వసూలు చేయాలని కోరుచున్నాము.

అంతేకాకుండా, ఈ మార్కెట్‌లో షాపుల కేటాయింపులు, అక్రమ బదిలీలు, ఒకే వ్యక్తి పేరుపై బహుళ షాపుల స్వాధీనం, అనధికార వ్యాపారాలు, రైతుల వద్ద అక్రమ వసూళ్లు, అద్దె మరియు విద్యుత్ బిల్లుల బకాయిలు వంటి అంశాలన్నింటిపై విజిలెన్స్ విభాగం ద్వారా సమగ్ర విచారణ (విజిలెన్స్ విచారణ) నిర్వహించి, ప్రభుత్వానికి జరిగిన ఆర్థిక నష్టాన్ని అంచనా వేసి, బాధ్యులైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వినమ్రంగా కోరుతున్నాము.ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించడం, ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడడం, స్థానిక నిరుద్యోగులకు న్యాయం చేయడం మరియు కుషాయిగూడ కూరగాయల మార్కెట్‌ను దాని అసలు లక్ష్యాలకు అనుగుణంగా నిర్వహించేందుకు తక్షణమే విజిలెన్స్ విచారణకు ఆదేశాలు జారీ చేయవలసిందిగా కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున మనవి చేస్తున్నాము.మీరు చేపట్టే విచారణకు కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ నుండి కుషాయిగూడ కాలనీ వాసులందరూ మీకు పూర్తి సహకారం అందిస్తామని చక్రపాణి గౌడ్ మరియు కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పనగట్ల చక్రపాణి గౌడ్, చల్లా ప్రభాకర్, కొడకండ్ల యాదయ్య వెంకటేశ్వర్లు, పండాల గణేష్ గౌడ్, దయానంద్, పిట్టల రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# బైక్ ప్రమాదంలో గాయపడిన బీఆర్ఎస్ యువ నాయకుడు శ్రవణ్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్ జులై /30** సంగారెడ్డి జిల్లా పట్టణంనికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు శ్రవణ్ రెడ్డి ఇటీవల బైక్ ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ బుధవారం ఆయన నివాసానికి వెళ్లి ఆత్మీయంగా పరామర్శించారు. పార్టీ నాయకులుకార్యకర్తలతో కలిసి వెళ్లిన ఎమ్మెల్యే శ్రవణ్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ప్రమాదం ఎలా జరిగిందనే వివరాలు తెలుసుకున్నారుఈ సందర్భంగా ఆయన త్వరగా పూర్తిగా కోలుకుని మళ్లీ ప్రజా సేవలో చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. ధైర్యంగా ఉండాలనిపార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారుపరామర్శ అనంతరం శ్రవణ్ రెడ్డి ఇంట్లో ఉన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారితో మొదటిసారి దిగిన ఫొటోను చూపిస్తూ ఆ జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే ఆప్యాయంగా మాట్లాడి, ఎలాంటి అవసరం వచ్చినా సమాచారం ఇవ్వాలని సూచించారుఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి వేణుగోపాల స్వామి, కౌన్సిలర్ లాడే మల్లేశం, 9వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి లాడే బాలు, మండల పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, విఠల్, పార్టీ కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, లక్ష్మారెడ్డి, మోహన్ సింగ్ నాయక్వాజిత్ చింటూ సంగమేష్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో సదాశివపేట మండల ప్రజలకు పోలీస్ వారి సూచనలు అప్రమత్తంగాఉండాలి




**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట భారీ వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రజలకు పోలీసు వారు విజ్ఞప్తి1. పాడుపడ్డ లేదా పగుళ్లు ఉన్న ఇళ్లలో ఉండకూడదు. 2. అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు వెళ్ళకూడదు. 3. కరెంటు స్తంభాలు , తెగిన వైర్లు ఉన్న దగ్గరికి వెళ్ళకూడదు– ముట్టకూడదు. 4. పంట పొలాల దగ్గర బోర్ మోటార్స్ వేసినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. 5. పారుతున్న వాగులు ,వంతెనలు , నదులు గుండా నడిచేవారు కానీ వాహనదారులు విటి గుండా దాటకూడదు. 6. వర్షపు నీరు ఎక్కువగా చేరిన ప్రాంతాల్లో నడవ కూడదు. 7. చిన్నారులు , వృద్ధులు గర్భిణీలు బయటకు వెళ్ళ వద్దు. 8. ఈత కోసం , చేపల వేటకు వెళ్లి మరియు సరదాగా సెల్ఫీ కోసం వెళ్లి ప్రాణాల మీదికి తెచ్చుకోకండి. 9. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100/112 కు కాల్ చేయండి. అన్నారు

# ఎస్సీ--ఎస్టీ యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి మెదక్‌లో జాతీయ ఎస్సీ--ఎస్టీ హబ్ ఆధ్వర్యంలో అవగాహన, వెండర్ డెవలప్‌మెంట్ కార్యక్రమం



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్,టౌన్ :-** ఎస్సీ--ఎస్టీ యువత ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. జాతీయ ఎస్సీ--ఎస్టీ హబ్ ( యన్ ఎస్ ఎస్ హెచ్ ), హైదరాబాద్ ఆధ్వర్యంలో, దళిత్ ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ( డిఐసిసిఐ ) సహకారంతో గురువారం మెదక్‌లోని వినాయక కన్వెన్షన్ హాల్‌లో ఎంటర్‌ప్రెన్యూర్ అవగాహన, ప్రత్యేక వెండర్ డెవలప్‌మెంట్ కార్యక్రమం నిర్వహించారు.అతిథుల స్వాగతం, జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన కార్యక్రమంలో తెలంగాణ--ఆంధ్రప్రదేశ్ ఎన్ఎస్ఎస్‌హెచ్ఓ ఎస్. సురేష్ స్వాగత ప్రసంగం చేశారు. డిక్కీ తెలంగాణ చాప్టర్ అధ్యక్షుడు జె. సీతారాం, డిక్కీ మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు అరుణ దాసరి, ఎన్ఎస్ఐసీ (ఏపీ--తెలంగాణ) జోనల్ జనరల్ మేనేజర్ వి. సురేష్ బాబు మాట్లాడుతూ.. పారిశ్రామిక అవకాశాలు, ప్రభుత్వ పథకాలు, ఎస్సీ--ఎస్టీ పారిశ్రామికవేత్తలకు అందుబాటులో ఉన్న సహాయ కార్యక్రమాలను వివరించారు.సాంకేతిక సమావేశంలో ప్రభుత్వ కొనుగోలు విధానాలు, వెండర్ రిజిస్ట్రేషన్, ఆర్థిక సహాయం, వ్యాపారాభివృద్ధికి సంబంధించిన అంశాలపై నిపుణులు అవగాహన కల్పించారు.ఈకార్యక్రమంలో కోఆర్డినేటర్ దుర్గాప్రసాద్, దళిత సంఘాల నాయకులు, విద్యార్థులు, యువ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1లోగా సీపీఎస్ రద్దు చేయాలి

## డిమాండ్లు నెరవేర్చకుంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమం.

## పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎల్. మల్లారెడ్డి.



**వాస్తవ తెలంగాణ న్యూస్,మెదక్ టౌన్ :-** రాష్ట్రంలోని ఉద్యోగులు, ఉపాధ్యాయులకు సీపీఎస్‌ను సెప్టెంబర్ 1, 2026లోగా రద్దు చేయాలని పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎల్. మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడంతో పాటు పీఆర్సీని ప్రకటించాలని కోరారు.గురువారం హవేలీ ఘన్‌పూర్ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వం నిర్ణీత గడువులోగా ఈ డిమాండ్లను అమలు చేయకపోతే పీఆర్టీయూ టీఎస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమ కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు.ఉద్యోగులు, ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలపై ప్రభుత్వం వెంటనే సానుకూల నిర్ణయం తీసుకుని గడువులోగా అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈసమావేశంలో హవేలీ ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు సుభాష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

# ఇల్లు కూలిపోయిన బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన శంకర్‌పల్లి మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్



**శకం, శంకర్ పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్‌పల్లి మున్సిపాలిటీ 4వ వార్డులోని బల్కాపూర్‌లో కురిసిన భారీ వర్షాల కారణంగా ఖానాపురం అమృతమ్మ నివాసం కూలిపోయింది. ఈ ఘటన విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ సంఘటనా స్థలాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ యోగేష్ , మున్సిపల్ వైస్ చైర్మన్ శ్వేతా పాండురంగారెడ్డి, స్థానిక కౌన్సిలర్ లలిత మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం ద్వారా ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతేకాకుండా, బాధిత కుటుంబానికి వెంటనే ఉపశమనం కలిగించే ఉద్దేశంతో మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ తన సొంత నిధుల నుంచి రూ.10,000 ఆర్థిక సహాయం అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి... మున్సిపల్ కమిషనర్ సాయికుమార్



**నర్సాపూర్, వాస్తవ తెలంగాణ//** ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ చెరుకు సాయికుమార్ సూచించారు. భారీగా కురుస్తున్న వర్షాలకు పట్టణంలోని చౌరస్తా వద్ద నిలిచిన నీటిని తొలగించారు. అనంతరం పట్టణంలోని పలు వార్డుల్లో పర్యటించి శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లను తొలగించుకోవాల్సిందిగా సూచించారు. మున్సిపాలిటీ ద్వారా ఏర్పాటు చేసిన రిహాబిటేషన్ సెంటర్ లకు వెళ్లాల్సిందిగా సూచించారు . ప్రస్తుత భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కరెంటు స్తంభాలకు, శిథిలావస్థలో గల గోడలు ఇండ్ల పరిసరాలలో ఎవరు సంచరించరాదని సూచించారు . అత్యవసర పరిస్థితులలో మున్సిపల్ కార్యాలయం నందు సంప్రదించవలసినదిగా పట్టణ ప్రజలకు మున్సిపల్ కమిషనర్ చెరుకు సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు అధికారులు రాములు, శానిటరీ ఇంచార్జ్ సల్ల మురళి మోహన్, వర్క్ ఇన్స్పెక్టర్లు భూపాల్, వినీత్, జవాన్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ పోస్టుల ధ్రువపత్రాల పరిశీలన పూర్తి



**వాస్తవ తెలంగాణ న్యూస్, మెదక్ టౌన్ :-** మెదక్, హవేలీ ఘన్‌పూర్ మండలాలు, మెదక్ మున్సిపాలిటీ పరిధిలో ఖాళీగా ఉన్న నాలుగు అంగన్‌వాడీ టీచర్ పోస్టులకు మొత్తం 57 దరఖాస్తులు అందగా, 48 మంది అభ్యర్థులు సర్టిఫికెట్ల ధ్రువీకరణకు హాజరయ్యారు. అదేవిధంగా మెదక్, పాపన్నపేట, కొల్చారం మండలాల పరిధిలోని ఐదు అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులకు 32 దరఖాస్తులు అందగా, 23 మంది అభ్యర్థులు సర్టిఫికెట్ ధ్రువీకరణ ప్రక్రియలో పాల్గొన్నారు. సంబంధిత అధికారులు అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలించి తదుపరి ఎంపిక ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala (M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph 8499902850/RNI NO:TELTEL/2022/81794